అడ్డదారులు.. పన్ను ఎగవేతలు

యథేచ్ఛగా జీరో, కల్తీ సరకుల రవాణా

ఈనాడు, కామారెడ్డి, న్యూస్‌టుడే, మద్నూర్

కల్తీ సరకు, సామగ్రి తరలింపులు జిల్లా మీదుగా యథేచ్ఛగా సాగుతున్నాయి. రవాణా శాఖ అధికారులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని చెబుతున్నా.. అడ్డదారుల్లో తరలిస్తూ పన్ను ఎగవేస్తున్నారు. తెలంగాణ-మహారాష్ట్ర అంతర్రాష్ట్ర సరిహద్దులో మహారాష్ట్ర రవాణా శాఖ నిబంధనలను కట్టుదిట్టం చేసింది. అనుమతి పత్రాలు లేకుండా, సామర్థ్యానికి మించి సరకులు తరలింపునకు అడ్డుకట్ట వేసేందుకు తనిఖీ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. దీంతో సంగారెడ్డి-నాందేడ్-అకోలా(ఎస్ఎన్ఎ-144) జాతీయ రహదారి నుంచి మద్నూర్ మీదుగా మహారాష్ట్రకు రాకపోకలు సాగించే అక్రమార్కులు అడ్డదారులు తొక్కుతున్నారు.

పెద్దతడ్గూర్ మీదుగా..

తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే వాహనాలు మద్నూర్ మండలంలోని పెద్దతడ్గూర్ మీదుగా మహారాష్ట్ర, కర్ణాటకకు చేరుకుంటున్నాయి. జాతీయ రహదారి కంటే అడ్డదారుల ద్వారానే రాకపోకలు సాగించే వాహనాల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ విషయం రవాణా శాఖ అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ సిబ్బంది కొరత ఉందనే సాకుతో ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు. ఇదే అదనుగా కల్తీకల్లు తయారీదారులు మహారాష్ట్ర నుంచి పెద్దఎత్తున మత్తుపదార్థాలు, గుట్కా, పాన్ మసాలాలు తరలిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

నామమాత్రపు తనిఖీలు..

★ జిల్లాలో ఉన్నటువంటి రవాణా తనిఖీకేంద్రాలు ఒక్కో వాహనానికి ధర కట్టి వసూళ్లు చేస్తున్నారు. జాతీయ రహదారులపై కూడా వసూళ్లు బహిరంగంగా సాగుతున్నా ఉన్నతాధికారులు మామూలుగా తీసుకుంటున్నారని పలువురు పేర్కొంటున్నారు.

★ మహారాష్ట్రలో మాదిరిగా రవాణా తనిఖీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బిగించడంతో పాటు వేబ్రిడ్జిలు ఏర్పాటుచేస్తే కల్తీ సరకు అక్రమరవాణాకు అడ్డుకట్ట పడనుంది.

పెద్దతడ్గూర్ మీదుగా రాకపోకలు సాగిస్తున్న సరకుల వాహనం

జీఎస్టీ చెల్లించకుండా..

వ్యాట్(విలువ ఆధారిత పన్ను) స్థానంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని అమలు చేస్తోంది. జీఎస్టీ అమలు ప్రారంభించిన మొదట్లో సరకుల రవాణా పూర్తిగా ఇన్‌వాయిస్ ఆధారంగానే సాగించారు. ఇటీవల వివిధ రకాల సరకులకు జీఎస్టీ ఎగవేస్తూ అడ్డదారుల ద్వారా నిర్దేశిత ప్రాంతాలకు చేరవేస్తున్నారు. మద్నూర్ మండలంలోని సలాబత్‌పూర్ పరిసర ప్రాంతాల్లో వాణిజ్య, జీఎస్టీ, సీఎస్టీ శాఖల అధికారులు సంయుక్తంగా చేపట్టిన తనిఖీల్లో జీరో సరకు రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఇటీవల నిజామాబాద్, కామారెడ్డి జిల్లాకేంద్రాల్లో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నవారిని పట్టుకున్నారు. అడ్డదారుల గుండా మహారాష్ట్రకు తరలింపులు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి 'ఈనాడు'కు తెలిపారు. తనిఖీ కేంద్రాల ఏర్పాటుపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.



ఈ చిత్రాన్ని చూస్తే కంటికి పరీక్ష పెట్టినట్టే. ఆకుపచ్చ రంగులో ఉంది నాచు అనుకుంటే పొరపడినట్టే. నిజానికి అవి నీళ్లు. నిజాంసాగర్ జలాశయంలోకి కొత్త నీరు వచ్చి చేరింది. వానాకాలం పంటల సాగుకు ఆదివారం విడుదల చేసిన నీరు ఇలా ఉంది. ప్రాజెక్టు 17.802 టీఎంసీలతో నిండుకుండలా ఉంది.

- న్యూస్‌టుడే, నిజాంసాగర్

విత్తన శుద్ధితో..
పంటకు రక్షణ

సదాశివనగర్, న్యూస్‌టుడే : పంటల సాగులో అధిక దిగుబడులు సాధించాలంటే నాణ్యమైన విత్తనం ఎంపిక కీలకమని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినులు పేర్కొన్నారు. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డిలో విత్తనశుద్ధి ప్రాముఖ్యం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వ్యవసాయదారులకు వివరించారు. పంట విత్తిన తర్వాత పురుగుల మందులు పిచికారీ చేసి అనవసరమైన ఖర్చులు పెంచుకోవడం కంటే విత్తనశుద్ధి చేసుకోవడంతో పంట తొలిదశలో వచ్చే చీడపీడలను నివారించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ సదాశివరెడ్డి, రైతులు అశోక్, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, జగన్‌రెడ్డి, సాయాగౌడ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థినులు

నష్టం అంతటా.. మరమ్మతులు ఒకేచోట



ఇటీవల కురిసిన వర్షాలకు కామారెడ్డి జిల్లాకేంద్రంలో పంచముఖి హనుమాన్ కాలనీ వద్ద భారీ వరద కారణంగా కాల్వ కొట్టుకుపోయింది. ఈ మార్గం మీదుగా 6 కాలనీలకు వరద వెళ్తోంది. ఇటీవల రూ.25 లక్షలతో భారీ వరద వచ్చే చోట అడ్డుగోడ కట్టేందుకు యంత్రాంగం చర్యలు చేపడుతోంది. పనులు తుది దశలో ఉన్నాయి.

జిల్లాకేంద్రంలో ఉపాధ్యాయకాలనీలో రెండు చోట్ల వరద నీటి కాల్వలు కొట్టుకుపోయాయి. వరద ఉద్ధృతి తట్టుకోవడం కష్టమై సీసీ దిమ్మెలు ధ్వంసమయ్యాయి. వరద ఒక్కసారిగా రావడంతో కాల్వపై నుంచి సమీప కాలనీలకు వెళ్లి ఇబ్బందులు తలెత్తాయి. కానీ ఇక్కడ ఎలాంటి పనుల ఊసేలేదు.



న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

జిల్లాకేంద్రంలో వరద నష్టాన్ని పూడ్చేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపడుతున్నా పూర్తిస్థాయిలో ఫలితమివ్వడం లేదు. సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో తక్షణ చర్యలకు ఉపక్రమించినా కొన్ని చోట్ల పనుల జాడే లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు జిల్లాకేంద్రంలో రూ.50 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. నాలాలు రూపురేఖలు కోల్పోయాయి. కాలనీల్లోకి వరద చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారు. వరద కాల్వలు ధ్వంసమైన చోట వేగంగా పనులు చేపట్టాల్సి ఉన్నా చర్యలు కరవయ్యాయి.

★ జిల్లాకేంద్ర జనాభా: 104236
★ మొత్తం వరద కాల్వలు 11 కి.మీ.
★ ధ్వంసమైన ప్రాంతాలు: 8
★ నిధుల ఆవశ్యకత : సుమారు రూ.5 కోట్లు

పూర్తిస్థాయిలో చేయకుంటే కష్టాలే..

జిల్లాకేంద్రంలో 11 కి.మీ మేర వరద కాల్వలున్నాయి. పనులు చేపట్టడంలో గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా అనతికాలంలోనే ధ్వంసమయ్యాయి. శ్రీరాంనగర్, రుక్మిణికుంట, బతుకమ్మకుంట, పంచముఖి హనుమాన్‌కాలనీ, ఉపాధ్యాయకాలనీ, గాంధీనగర్, వాసవీనగర్ మీదుగా వరద సిరిసిల్ల రోడ్డులోని నాలాకి వెళ్తుంది. ఈ మార్గంలో పనులు పక్కాగా చేపడితేనే సత్ఫలితాలు వస్తాయి.

నిధుల కొరత పెద్ద సమస్య

పురపాలికలో నిధుల కొరత కారణంగా రూ.కోట్ల విలువైన ప్రగతి పనులు పాడైన చోట మరమ్మతులకు అగచాట్లు తప్పడం లేదు. అధికారులు నివేదిక రూపొందించి సర్కారుకు పంపితేనే ప్రత్యేక నిధులు వచ్చే అవకాశాలున్నాయి. ఈ విషయమై 'న్యూస్‌టుడే' కమిషనర్ సుజాతను వివరణ కోరగా.. నిధుల కోసం సర్కారుకు ప్రతిపాదనలు పంపుతామన్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

జిల్లాకేంద్రంలో పనుల తీరిది

ఆదాయం ఘనం..
వసతులు శూన్యం

రెండున్నరేళ్లుగా ధరణి టౌన్‌షిప్ కొనుగోలుదారుల ఇబ్బందులు

న్యూస్‌టుడే, కామారెడ్డి కలెక్టరేట్

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ధరణి టౌన్‌షిప్‌లో రెండున్నరేళ్ల కిందట రూ.లక్షలు చెల్లించి ఇళ్లు, ప్లాట్లు కొనుగోలు చేసినవారికి ఇబ్బందులు తప్పడం లేదు. రూ.లక్షలు వెచ్చించినా అద్దె ఇంట్లో ఉండాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వాన్ని, స్థానిక అధికారులను విశ్వసించి కొనుగోలు చేస్తే వెంచర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రూ.42 కోట్లకు పైగా..

రాజీవ్ స్వగృహ పేరిట 2008-09లో నిర్మించిన 60 ఇళ్లు, 289 ప్లాట్లను 2022 మార్చి నుంచి డిసెంబరు వరకు అప్పటి భారాస ప్రభుత్వం మూడు విడతల్లో విక్రయించింది. ఇందులో నిజామాబాద్‌కు చెందిన వారు 100కి వరకు ఉండగా.. మిగతా వారు కామారెడ్డివాసులు ఉన్నారు. రోడ్లు, విద్యుత్తు, మురుగు కాల్వలు, నీటి ట్యాంకు వంటివి పూర్తిచేయడంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తామని భరోసా ఇవ్వడంతో ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు ఒక్కో ఇంటికి రూ.32 లక్షల వరకు, ప్లాటుకు రూ.15 లక్షలకు కొన్నారు. ఇలా ప్రభుత్వానికి రూ.42 కోట్లకు పైగానే ఆదాయం వచ్చింది. ఇళ్లు కొనుగోలు చేసిన వారు మరమ్మతులకు రూ.15 లక్షల వరకు అదనంగా వెచ్చించామని పేర్కొంటున్నారు.

ధరణి టౌన్‌షిప్‌లో ఇళ్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు

రూ.24 లక్షలతో ఇల్లు కొన్నా..

నేను ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేసి పదవీవిరమణ పొందా. రిజిస్ట్రేషన్‌తో కలిపి ఇంటి కొనుగోలుకు రూ.24 లక్షలు ఖర్చయింది. మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ప్రస్తుతం అద్దె ఇంట్లోనే ఉంటున్నా. ఇటు ఇంటి అద్దె, అటు బ్యాంకు రుణం రెండింటిని చెల్లిస్తున్నా. **- మోహన్‌రెడ్డి, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి, కామారెడ్డి**

నిధులు వస్తేనే..

ధరణి టౌన్‌షిప్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు మా వద్ద నిధులు లేవు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైతే వెంటనే సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటాం. **- సుజాత, పుర కమిషనర్ కామారెడ్డి**

న్యాయం చేయాలి..

- దివ్య, ఉద్యోగి, కామారెడ్డి

నేను, నా సోదరుడు కలిసి రెండు ప్లాట్లు కొనుగోలు చేశాం. రెండు ప్లాట్లకు రుణాన్ని తీసుకున్నాం. అన్ని వసతులు కల్పిస్తామని రెండేళ్లు అవుతున్నా పట్టించుకోవడం లేదు. దీంతో ఇంటిని నిర్మించుకోలేక పోతున్నాం. ప్రతినెలా బ్యాంకు రుణం చెల్లిస్తున్నాం.

వైద్యం.. దైన్యం ప్రసూతి శస్త్రచికిత్సల్లేవ్ బడుల్లో పర్యాటక క్లబ్‌లు రక్షకులు క్షేమమేనా..! 16లో

విద్యుత్తు చౌర్యం విలువ రూ.2.5 కోట్లు

★ ఇటీవల కామారెడ్డి, రాజంపేట మండలాల్లోని 36 వేల సామర్థ్యమున్న కోళ్ల ఫారాలను విద్యుత్తు అధికారులు తనిఖీ చేశారు. కొన్ని ఫారాలకు విద్యుత్తు మీటర్ నుంచి కాకుండా నేరుగా డీటీఆర్ నుంచి తీగలు అమర్చుకొని సరఫరా చేసుకుంటున్నారని గుర్తించి జరిమానా విధించారు.

★ రాజంపేట మండల కేంద్రంలో వ్యవసాయానికి వాడుకునే ఓ నియంత్రికపై 5 కనెక్షన్లు అధికంగా ఉండడంతో దానిపై భారం ఎక్కువైంది. వీరు ఎలాంటి డీడీలు చెల్లించకుండానే వాడుకుంటున్నట్లు తేలడంతో డీడీలు కట్టిన రైతులు ఇతరుల కనెక్షన్లను తొలగించారు.

న్యూస్‌టుడే, కామారెడ్డి కలెక్టరేట్

జిల్లాలో అధికారులు, సిబ్బందికి చిక్కకుండా ఇళ్లు, వాణిజ్య సముదాయాలు, వ్యవసాయం, చిన్న పరిశ్రమల్లో కొంతమంది విద్యుత్తు చౌర్యానికి పాల్పడుతున్నారు. జిల్లావ్యాప్తంగా నెలకు సుమారు రూ.28-30 కోట్ల విద్యుత్తు బిల్లులు వసూలు అవుతుంటాయి. నెలకు 8.69 శాతం ఎనర్జీ లాస్ కింద వస్తుందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. విద్యుత్తు చౌర్యానికి సంబంధించి విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో ఏడాదికి సుమారు 2 వేల కేసులు నమోదవుతున్నాయి. ఈ గణాంకాల ప్రకారం సుమారు రూ.2.5 కోట్లు విలువ చేసే విద్యుత్తును అక్రమంగా వాడుకుంటున్నట్లు స్పష్టమవుతుంది.

అవగాహన కల్పిస్తూ..

జిల్లాలో గృహ విద్యుత్తు కనెక్షన్లు 2.41 లక్షలు, వాణిజ్య 33 వేలు, చిన్న పెద్ద పరిశ్రమలు కలిపి 4100 ఉన్నాయి. వ్యవసాయ కనెక్షన్లు 1.09 లక్షలకు పైగా ఉండగా కొందరు ఎలాంటి డీడీలు చెల్లించకుండా విద్యుత్తు పొందుతున్నారని.. వారితో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని డీడీలు కట్టి సరఫరా తీసుకున్న కర్షకులు వాపోతున్నారు. నియంత్రికల వద్ద కనెక్షన్ పొందిన రైతుల వివరాలు రాయిస్తే.. సమస్యకు పరిష్కారం లభిస్తుందని పేర్కొంటున్నారు. కోళ్ల, ఇతర పరిశ్రమల్లో జరుగుతున్న విద్యుత్తు చౌర్యాన్ని నివారించాలంటే ప్రతినెలా తనిఖీలు చేయాలి. కొంతమంది గృహాలకు మీటర్లు లేకుండానే వినియోగించి జరిమానాలు, కేసుల బారిన పడుతున్నారు.

జిల్లాలో ఏడాదికి రెండు వేల కేసులు నమోదు

పకడ్బందీగా వ్యవహరిస్తున్నాం

సిబ్బంది, అధికారులతో దాడులు నిర్వహించి అక్రమార్కులను పట్టుకుంటున్నాం. అయినప్పటికీ కొన్నిచోట్ల రహస్యంగా విద్యుత్తును వాడుకుంటున్నారు. విద్యుత్తు చౌర్యం విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నాం. **- రమేశ్‌బాబు, ఎస్ఈ, ఎన్పీడీసీఎల్, కామారెడ్డి**

కామారెడ్డి మండలంలో ఓ కోళ్లఫారం వద్ద నియంత్రిక నుంచి నేరుగా కనెక్షన్ ఇచ్చారిలా..

1న కేంద్ర మంత్రి రాక

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అక్టోబరు 1న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కామారెడ్డికి రానున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం కొత్త బస్టాండు వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం సుభాశ్‌రోడ్డు, తిలక్‌రోడ్డులో భాజపా సభ్యత్వ నమోదు స్వీకరణ చేపడతామన్నారు. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రాజారెడ్డి గార్డెన్స్‌లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

గడువు పొడిగింపు

నిజామాబాద్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని ఐటీఐల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఐదో దశ ప్రవేశాల ప్రక్రియ గడువు ఈ నెల 30 వరకు పొడిగించినట్లు జిల్లా కన్వీనర్ యాదగిరి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొని సోమవారం కళాశాలకు హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయింది
నేను, మహమ్మద్ అమ్జద్ ఖాన్ S/o. మహ్మద్ ముజీద్ ఖాన్ R/o. H.No. 3-2-79, కోటగల్లి, (గ్రా॥&మం॥) బాన్సువాడ, జిల్లా: కామారెడ్డి. ఇంటి నుండి మీసేవ (పాత వీక్లీ మార్కెట్), బాన్సువాడకు ప్రయాణిస్తున్నప్పుడు నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం. X0842358 పోయినది. ఎవరికైనా దొరికితే దయచేసి ఈ క్రింది నెం.కి సంప్రదించండి.
Cell: 9618007610

పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఓటరు నమోదు

నేటి నుంచి నవంబరు 6 వరకు గడువు

న్యూస్‌టుడే, నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ ఆదిలాబాద్ - మెదక్ - కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పదవీ కాలం 2025 మార్చి 29తో ముగియనుంది. ఆయా స్థానాలకు ఎన్నికల నిర్వహణకు ఓటరు జాబితా రూపొందించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 30 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమై నవంబరు 6 వరకు స్వీకరిస్తారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కోసం ఫారం-19, పట్టభద్రుల కోసం ఫారం-18 ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో ceotelangana.nic.in వెబ్‌సైట్లో దరఖాస్తు చేయొచ్చు. మాన్యువల్‌గా ఆయా ఫారాలు నింపి స్థానిక తహసీల్దార్ కార్యాలయాల్లో ఇవ్వొచ్చు. అక్టోబరు 16, 25 తేదీల్లో ఎన్నికల అధికారులు ప్రకటన జారీ చేయనున్నారు. ఇది వరకు ఓటు నమోదు చేసుకున్న వారు సైతం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందే.

డిసెంబరు 30న తుది జాబితా

నవంబరు 23న ముసాయిదా జాబితా ప్రకటించి ఆ రోజు నుంచి డిసెంబరు 9 వరకు స్వీకరిస్తారు. అభ్యంతరాలను డిసెంబరు 25 వరకు పరిష్కరించి అదే నెల 30న తుది ఓటరు జాబితా ప్రకటిస్తారు. గతంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 24,713, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి 3,078 మంది ఓటర్లు ఉన్నారు. గతంలో ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేసిన వారంతా తిరిగి కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలి. అప్పుడు ఓటేసినా.. వేయకున్నా ఇప్పుడు మళ్లీ కొత్త జాబితానే అధికారులు రూపొందిస్తారు. దీని ప్రకారమే ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తారు.

2019 జాబితా ప్రకారం..

విభాగం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఉపాధ్యాయ	15,892	7,322	0	23,214
పట్టభద్రులు	1,35,218	61,077	26	1,96,321

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
సమాచారం అందరికీ చేరుతుందిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
వివాహ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
నిజామాబాద్: 9000566042, 8008709958, 9963849851, 9963849825,
బోధన్: 9959097634, ఆర్మూర్: 8008553004
కామారెడ్డి : 8008709960, బాన్సువాడ : 8008709959

నానమ్మ - తాతయ్య గార్ల దివ్య ఆశీస్సులతో... పదవీ విరమణ మహోత్సవ శుభాకాంక్షలు
గత 34 సంవత్సరాలుగా శిశుమందిర్ ఆచార్యునిగా మరియు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా అంకితభావంతో పనిచేస్తూ TPUS ఉపాధ్యాయ సంఘంలో అనేక బాధ్యతలు నిర్వహించి ఎందరో ఉపాధ్యాయులకు మార్గదర్శిగా ఉంటూ, తండ్రిగా మా యొక్క ఉన్నతికి బాటలు వేసిన మా నాన్నగారు..
గౌ॥ శ్రీ యార్లగడ్డ రాఘవేందర్ రావు గారు
శ్రీమతి & శ్రీ యార్లగడ్డ సరస్వతి - రాఘవేందర్ రావు గారు
స్కూల్ అసిస్టెంట్, జీవశాస్త్రం
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
మిట్టపల్లి, నిజామాబాద్.
నేడు పదవీ విరమణ చేయుచున్న శుభసందర్భంగా వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని మనసారా కోరుకుంటూ...
అభినందనలతో...
కూతురు - అల్లుడు : పరుచూరి జ్యోతి - వెంకట ప్రమోద్ (USA)
కుమారుడు - కోడలు : యార్లగడ్డ దివ్య - నితిన్ (Canada)
చి॥ సాన్వి

(c) eenadu

భూమికి పచ్చాని రంగేసినట్లు!

పచ్చని చెట్ల మధ్యలో పల్లె.. ఊరును చుట్టుముట్టుకొని కనుచూపు మేర పచ్చని పంట పొలాలు.. అక్కడక్కడ రైతులు వెళ్లేందుకు పిల్ల బాటలు.. చూడడానికి ఎంతో మనోహరంగా ఉంది కదూ! నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం రాణాకలాన్ గ్రామంలో తీసిన చిత్రమిది. ఈ గ్రామం ప్రముఖ పర్యాటక ప్రాంతం. ఇటీవల కురిసిన వర్షాలకు గుట్టల మధ్యలో కొలువైన అలీసాగర్ జలాశయం నీటితో తొణికిసలాడుతోంది. ఇక్కడి గుట్టపై నుంచి చూస్తే ప్రకృతి ఒడిలో పల్లె ఒదిగిపోయినట్లు ఆహ్లాదకరంగా ఉంది.

– ఈనాడు, నిజామాబాద్

వైద్యం.. దైన్యం

● ప్రతిపాదనలకే పరిమితమైన దోమకొండ సీహెచ్‌సీ ఉన్నతీకరణ

న్యూస్‌టుడే, దోమకొండ

జిల్లాకేంద్రానికి 20 కి.మీ దూరంలోని దోమకొండలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు ఇక్కడి ప్రజల ఏళ్ల కల. మూడు దని, ఉన్నతాధికారుల సూచన మేరకు గత పంచాయతీ పాలకవర్గం 1796, 1797 సర్వే నంబర్లలో 4.03 ఎకరాల స్థలం ఇవ్వటానికి తీర్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం షబ్బీర్‌అలీ చొరవతో ఒక్కొక్కటిగా అడుగులు పడుతున్నాయి. ఆసుపత్రి ఉన్నతీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జూన్‌లో వైద్య విధాన పరిషత్, సర్కారుకు నివేదించారు. ఆసుపత్రి నిర్మాణానికి రూ.43 కోట్లు, వైద్య పరికరాలకు రూ.2.50 కోట్లు మంజూరుకు ప్రతిపాదించారు. ప్రక్రియలో వేగం పెంచితే ప్రజలకు మెరుగైన వైద్యం అందనుంది.

దోమకొండలోని సామాజిక ఆరోగ్య కేంద్రం

జిల్లాల సరిహద్దులో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం ఉన్నతీకరణ ప్రతిపాదన మంజూరుకు నోచుకోవడం లేదు. ఎన్నికల సమయంలోనూ ఆయా పార్టీ అభ్యర్థులు ఆసుపత్రి మంజూరు చేయిస్తామని హామీలిచ్చారు. కానీ నేటికీ నెరవేరలేదు.

రూ.45.50 కోట్లతో..

దోమకొండలోని సామాజిక ఆసుపత్రి 1.66 ఎకరాల్లో ఉండగా.. గదులన్నీ గ్రౌండ్ ఫ్లోర్‌లోనే ఉన్నాయి. స్థాయి పెంపునకు స్థలం, భవనం సరిపో

కామారెడ్డికి సిఫార్సు చేస్తున్నారు

- బండారి లక్ష్మీనర్సయ్య, దోమకొండ

రోగులకు అత్యవసరమైతే కామారెడ్డి ఆసుపత్రికి పంపించేస్తున్నారు. స్థాయి పెంచి, ప్రత్యేక వైద్యులను అందుబాటులోకి తేవాల్సిన అవసరముంది.

ఉన్నతాధికారులకు నివేదించాం

- విజయలక్ష్మి, డీసీహెచ్‌ఎస్, కామారెడ్డి

దోమకొండ సీహెచ్‌సీని వంద పడకలకు ఉన్నతీకరించాలని వైద్య విధాన పరిషత్ కమిషనర్‌కు నివేదించాం. ఆసుపత్రి ఆవశ్యకత గురించి క్లుప్తంగా పేర్కొన్నాం.

ప్రసూతి శస్త్రచికిత్సల్లేవ్

➡ నవీపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో మూడేళ్లుగా నిలిచిన సేవలు

న్యూస్‌టుడే, నవీపేట

నవీపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో మూడేళ్లుగా ప్రసూతి శస్త్రచికిత్సలు నిలిచిపోయాయి. శస్త్రచికిత్స నిపుణులు, మత్తు వైద్యులు ఇక్కడ లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో పేద కుటుంబాలకు చెందిన గర్భిణులు ఆపరేషన్ నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.వేలల్లో ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది. మరోవైపు స్థానిక సీహెచ్‌సీలో అన్ని వసతులు ఉన్నా అవి నిరుపయోగంగా ఉంటున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి ప్రసూతి విభాగాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రసూతి శస్త్రచికిత్సల కోసం గర్భిణులు నిజామాబాద్ జీజీహెచ్‌కు రావడం వ్యయ, ప్రయాసలతో కూడుకున్న పని. ఈ మేరకు సీహెచ్‌సీల్లోనే శస్త్రచికిత్సలు చేయాలని 2017లో అప్పటి జిల్లా వైద్యాధికారి భావించారు. అందులో భాగంగా నవీపేట సీహెచ్‌సీలో రూ.10లక్షల వ్యయంతో ప్రసూతి శస్త్రచికిత్స విభాగం గది, బాలింతల సంరక్షణ కోసం 8 పడకలతో రెండు అధునాతన గదులను కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి 2021 వరకు నవీపేట, రెంజల్, ఎడపల్లి, మాక్లూర్ మండలాలకు చెందిన 573 మంది గర్భిణులు నయాపైసా ఖర్చు లేకుండా ప్రయోజనం పొందారు.



నవీపేట సీహెచ్‌సీ భవనం

వైద్యుల కొరత ఉంది

..కావ్య, వైద్యాధికారిణి, నవీపేట

మత్తు, శస్త్రచికిత్స చేసే వైద్యుల కొరత కారణంగా నవీపేటతో పాటు మరికొన్ని సీహెచ్‌సీల్లో ప్రసూతి శస్త్రచికిత్సలు కొంతకాలం నుంచి నిలిచిపోయాయి. తిరిగి వాటిని ప్రారంభించేందుకు ప్రభుత్వమే ఒక నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

బడుల్లో పర్యాటక క్లబ్‌లు

న్యూస్‌టుడే, కామారెడ్డి విద్యావిభాగం

ప్రభుత్వ బడుల్లో పర్యాటక క్లబ్‌ల ఏర్పాటుకు విద్యాశాఖ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడేందుకు, విద్యార్థులకు పర్యాటకంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతోంది. యువ టూరిజం పేరిట క్లబ్‌లను ఏర్పాటుచేయాలని సర్కారు నిర్ణయించింది. ఉపాధ్యాయుల భాగస్వామ్యంతో వీటిని నిర్వహించనున్నారు.

ఏర్పాటు ఇలా..

ఏడు నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులు ఉన్న చోట క్లబ్‌లలో సభ్యులుగా చేర్చుతారు. ఒక్కో క్లబ్‌కు ఒక విద్యార్థి బాధ్యత వహిస్తారు. ఒక ఉపాధ్యాయుడు సమన్వయకర్తగా నాయకత్వం వహిస్తారు. బడుల్లో ఆన్‌లైన్ ద్వారా ytc.toursim. gov.in వెబ్‌సైట్‌లో తమ బడుల వివరాలను నమోదు చేసుకోవాలి. పర్యాటక క్లబ్‌ల ద్వారా తెలంగాణ సాంస్కృతిక వారసత్వ పరిరక్షణకు సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులను భాగస్వాముల్ని చేయనున్నారు. విద్యార్థులతో తమ ప్రాంత పర్యాటక స్థలాలపై విస్తృత ప్రచారం చేయడానికి ఈ క్లబ్‌లు దోహదపడనున్నాయి.


Connecting Youth of the Nation through
Yuva Tourism Clubs
YUVA
TOURISM CLUB

జిల్లా	బడులు	విద్యార్థులు (లక్షల్లో)
కామారెడ్డి	1013	1.20
నిజామాబాద్	1234	1.46

● 'బడుల్లో విద్యార్థులకు చదువుతో పాటు చారిత్రక అంశాలపై పట్టు పెంచేలా విద్యాశాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టనున్నాం. పర్యాటక క్లబ్‌లు ఏర్పాటు చేసి దర్శనీయ స్థలాల సందర్శన చేస్తాం. సొంత ప్రాంతాల్లో ఉన్న చారిత్రక సంపదపై అవగాహన కల్పిస్తాం.' అని కామారెడ్డి విద్యాశాఖ సీఎంవో కృష్ణచైతన్య అన్నారు.

'కార్మికులపై వేధింపులు సరికాదు'

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: కామారెడ్డి ఆర్టీసీ డిపోలో కార్మికులపై వేధింపులకు పాల్పడడం సరికాదని ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ జగన్నాథం, న్యాయవాది నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్మికులను ఇబ్బందులు పెడుతున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విధుల కేటాయింపు, సెలవుల మంజూరు విషయంలో డబ్బులు ఇస్తేగానీ పని కావడం లేదని పేర్కొన్నారు. డిపోలో బోరు పాడైందని, సిబ్బంది పదవీ విరమణ కార్యక్రమాలకు నగదు వసూలు చేయడం అన్యాయమన్నారు. ఈ విషయమై ఆర్టీసీ ఎండీకి, రవాణాశాఖ మంత్రితో పాటు విజిలెన్స్‌కి కూడా నివేదించామన్నారు.

మూల మలుపు.. ప్రమాద పిలుపు

బడాపహాడ్ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులు వెంట వెంటనే వచ్చే మూలమలుపుల కారణంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్ని నుంచి బడాపహాడ్ పుణ్యక్షేత్రానికి 20 కి.మీ ఉంటుంది. ప్రతి శుక్ర, ఆదివారాల్లో వేలాది మంది భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వస్తుంటారు. వర్ని నుంచి బడాపహాడ్‌కు వెళ్లే మార్గం అటవీ ప్రాంతంలో ఇరుకుగా ఉంది. దీనికితోడు సైదిమల్, సిద్ధాపూర్, జాకోరా, జలాల్‌పూర్, పులిక్యాంప్ మీదుగా క్షేత్రానికి వెళ్లే అటవీ ప్రాంతంలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా ఒక్కసారిగా వచ్చే మూలమలుపులు ప్రమాదాలకు హేతువులవుతున్నాయి. ప్రతి రెండు వారాలకు సుమారు పది వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. రెండేళ్ల కిందట పుణ్యక్షేత్రానికి రోడ్డు వెడల్పు పనులు చేపడతామని హామీలు ఇచ్చిన నాయకుల మాటలు నీటిమూటలుగానే మారాయని ఆరోపిస్తున్నారు. కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం లేదు. వక్ఫ్‌బోర్డు అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకుని తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

న్యూస్‌టుడే, వర్ని

కూనీపూర్‌లో..

రామారెడ్డి పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న పోలీసుల పైనే వరుసగా మారణాయుధాలతో దాడులు చేస్తున్నాడో యువకుడు. ఈయేడు మార్చి నెలలో కత్తితో ఠాణాకు చేరుకున్న సదరు యువకుడు ఠాణాకు రక్షణగా ఉన్న అద్దాలను పగలగొట్టి లోపలికి ప్రవేశించి కానిస్టేబుల్‌పై కత్తితో దాడి చేశాడు. అడ్డుకునేందుకు ప్రయత్నించగా చేతికి గాయాలయ్యాయి. ఈ కేసులో యువకుడు జైలు పాలయ్యాడు.

జైలు నుంచి విడుదలైన యువకుడు సెప్టెంబరు 27న అర్ధరాత్రి పోలీసుస్టేషన్ పైకెక్కి హంగామా సృష్టించాడు. అనంతరం దాడికి దిగగా హెడ్‌కానిస్టేబుల్ కిందపడిపోవడంతో గాయాలయ్యాయి. ఇలా ఒకే వ్యక్తి వరుసగా రెండు సార్లు ఠాణాపై మారణాయుధాలతో పోలీసులపై దాడికి దిగడం జిల్లాలో సంచలనం రేపింది.

రక్షకులు క్షేమమేనా..!

● ఠాణాలకు సొంత భవనాలు లేక పోలీసుల అవస్థలు

న్యూస్‌టుడే, కామారెడ్డి నేరవిభాగం

సమాజంలో ఎక్కడ శాంతి భద్రతల సమస్య తలెత్తినా రక్షణ కల్పించేది పోలీసులే. . కానీ రక్షక భట నిలయాల్లో వారికి రక్షణ కరవైంది. జిల్లాలో కొత్తగా ఏర్పడిన మండలాల్లో ఏర్పాటైన పోలీసుస్టేషన్లు రక్షణ యోగ్యంగా లేవని సంబంధిత శాఖ అధికారులే పేర్కొంటున్నారు.

అద్దాలే రక్షణగా రామారెడ్డి పోలీసుస్టేషన్

ఇదీ పరిస్థితి..

జిల్లాలో 23 పోలీసు స్టేషన్‌లుండగా కొత్త మండలాల్లో ఏర్పాటైన ఠాణాలకు సొంత భవనాలు లేవు. రామారెడ్డి, నస్రుల్లాబాద్, రాజంపేట, పెద్దకొడప్‌గల్ మండలాల్లో ఇతర ప్రభుత్వ శాఖల భవనాల్లో ఠాణాలు కొనసాగుతున్నాయి. రామారెడ్డి పోలీసు స్టేషన్‌కు కేవలం అద్దాలే రక్షణగా ఉన్నాయి. నస్రుల్లాబాద్ ఠాణా కూడా వరండాలో కొనసాగుతోంది. రాజంపేట, పెద్దకొడప్‌గల్‌లోనూ ఇదే పరిస్థితి. కొన్నాళ్ల కిందట ఏర్పాటైన పల్వంచ, డోంగ్లీ, మహ్మద్‌నగర్ మండలాలకు పోలీసు స్టేషన్‌లు ఏర్పాటు కాలేదు. కొత్త మండలాలకు ఠాణాలు మంజూరు చేసి సొంత భవనాలు కేటాయించాలని కోరుతున్నారు.

రేకుల షెడ్డుతో ఉన్న నస్రుల్లాబాద్ ఠాణా

క్రీడాకారులకు అభినందన

మోపాల్: మంచిప్ప జడ్పీహెచ్‌ఎస్‌లో ఎస్‌జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాల రెజ్లింగ్ పోటీల్లో 40 మంది క్రీడాకారులు సత్తాచాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. స్వర్ణం సాధించిన క్రీడాకారులను ఎంఈవో ఆదివారం గేమ్‌సింగ్ అభినందించారు. అండర్-14, 17 విభాగాల్లో పోటీలు జరగగా 40 మంది గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.

బయటకు రావాలంటే భయం...!

పిట్లం మండలంలోని ఆయా గ్రామాల్లో శునకాల సంఖ్య పెరుగుతోంది. ప్రతి రోజు వీటి బారిన పడి పలువురు గాయాలపాలవుతున్నారు. ఇళ్ల నుంచి బయటకు రావాలంటే చిన్నారులు, వృద్ధులు జంకుతున్నారు. సమస్యను ఎంపీవో యాదగిరి దృష్టికి తీసుకువెళ్లగా... ప్రభుత్వ ఆదేశాల మేరకు వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. న్యూస్‌టుడే, పిట్లం

EENADU Classifieds

BUSINESS SERVICES

SAREES

మావద్ద కంచి, ఆరణి, ధర్మవరం, ఉప్పాడ, వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, నారాయణపేట, అన్ని రకముల పట్టు చీరలు & బెనారస్, కలకత్తా, సూరత్ ఫ్యాన్సీ చీరలు హోల్‌సేల్‌గా లభించును. Hyd, మియాపూర్ ఆల్విన్ కాలనీ. ✆ 7396099834.

REAL ESTATE

HOUSE FOR SALE

NZB, ఖలీల్‌వాడిలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురు సందులో 211 గజాల (హాస్పిటల్) ఇల్లు అమ్మకానికి కలదు. సంప్ర॥ 9849172250.

LAND FOR SALE

వర్ని, లక్ష్మాపూర్ క్యాంప్: 8 ఎ॥ వ్యవసాయ భూమి అమ్మబడును. దారి, కెనాల్, బోర్లు వసతులు కలవు. సంప్ర॥ 9490508040.

PLOT FOR SALE

For Sale Plat 200 Sq. Yards, NZB, 30 LK only. Contact: 9490207768.

To Book Your Classified Advertisements Please Call: ✆ 9000566042 ★ GST వర్తించును.

JOBS

Wanted Computer Operator. Preference: Legal Knowledge, Short hand/Type Higher. Contact: 9010492786, Call between 6 PM to 8 PM.

Prakash Hyundai Nizamabad Requires Below Staff: Spares Parts Manager: 5-6 Yrs Exp., Spares Parts Assistant: 2 Yrs Exp., Contact: 9133311667 (Whatsapp). Email: hrprakashyundai@gmail.com

PART TIME JOB: పార్ట్‌టైంగా కేవలం 12 రోజులు పనిచేయుటకు ఇంటర్/ డిగ్రీ స్టూడెంట్స్ కావలెను. ఆసక్తి గలవారు ఆధార్‌కార్డ్, ఫోటో, స్టడీ సర్టిఫికెట్‌తో నేరుగా సంప్రదించండి. Inter: 400/ Day, Degree: 500/ Day. సం॥ అనఘా లక్ష్మీ షాపింగ్ మాల్, ఆర్.పి. రోడ్, నిజామాబాద్.

న్యూ రాయల్ ఎన్‌ఫీల్డ్ డీలర్‌షిప్ NZB. అనుభవం గల మెకానిక్స్, టెక్నీషియన్స్ కావలెను. సాలరీ 10 వేలు/ 15 వేలు + ఇన్సెంటివ్స్, దేవి ఆటోమోబైల్స్. ✆ : 7207013435.

బాన్సువాడ LAXMI TVS నందు పని చేయుటకు అనుభవంగల మెకానిక్స్ మరియు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 9550370404.

విక్రమ్ హాస్పిటల్ నందు పని చేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సీనియర్ నర్సింగ్ ANM/ GNM స్టాఫ్ డే/నైట్ కావలెను. Call : 6300851096

త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషంట్స్ని చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 18k. ✆ 91609 00024, 96404 00073.

LAXMI-TVS నిజామాబాద్ 2 వీల్లర్ షోరూంలో పనిచేయుటకు సర్వీస్ అడ్వయిజర్స్, వర్క్‌షాప్ మేనేజర్స్ కావలెను. సాలరీ: 10K-25K. ✆: 9502363435.

TSKC & Career గైడెన్స్ & ప్లేస్‌మెంట్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న Spot Job Mela కోసం స్టార్ పవర్ డిజిటల్ టెక్నాలజీలో టీమ్ లీడర్స్ (3), ప్రాసెస్ అసోసియేటివ్ (30), సిస్టమ్ ఆపరేటర్ (4) కావలెను. తేదీ: 30-09-2024. స్థలం: PG-1 రూమ్, PG బ్లాక్, 10.30 AM. సంప్ర॥ ✆: 9640011779, 9059344379.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

చేయిచేయి కలుపుదాం.. స్వచ్ఛత పాటిద్దాం

నిజామాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా నగరంలోని గిరిజన మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ఆదివారం మానవహారం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో పరిసరాలు, గ్రంథాలయాన్ని శుభ్రం చేశారు. ప్రిన్సిపల్ సైదా జైనాబ్ తదితరులు పాల్గొన్నారు.

మానవహారంలో పాల్గొన్న వాలంటీర్లు

సాహిత్యంతో సంఘటితం

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: సాహిత్యంతో సమాజ సంఘటితానికి పాటుపడదామని సామాజిక సమరసత వేదిక కళా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కవి సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. మహనీయుల స్ఫూర్తితో మేలైన రచనలు చేయాలన్నారు. యాదాద్రి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు రంగయ్య మాట్లాడుతూ.. కవితలు సజీవంగా, సమాజ శ్రేయస్సుకు దోహదపడేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో విభాగ్ సహ సంయోజకులు బాలరాజ్‌గౌడ్, గౌరవాధ్యక్షుడు రాంచంద్రం, వేదిక జిల్లా అధ్యక్షుడు అమృత రాజేందర్, కవులు సామల కిరణ్, అంజయ్యగౌడ్, ప్రతినిధులు భూంరెడ్డి, భూపాల్, ప్రశాంత, దత్తురావు, రాజేందర్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కవులను సన్మానిస్తున్న సామాజిక సమరసత వేదిక ప్రతినిధులు

వాడిపోతున్న పత్తి పంటను చూపిస్తున్న రైతులు

కరెంట్ కష్టాలు.. రైతన్నలకు తిప్పలు..

గాంధారి, ఎల్లారెడ్డి, న్యూస్‌టుడే: శనివారం నుంచి ఆదివారం మధ్యాహ్నం వరకు నిలిచిన త్రీ ఫేజ్ విద్యుత్తు సరఫరాతో తిప్పారం, బూర్గుల్, తిప్పారం తండా, కరక్‌వాడికి చెందిన పత్తి రైతులు అవస్థలు పడుతున్నారు. గత మూడు రోజుల నుంచి ఎండ తీవ్రత పెరగడంతో పంట వాడిపోతోంది. బోర్లు ఉన్న రైతులు నీరు పారించడానికి రెండు రోజులుగా తిప్పలు పడుతున్నారు. దీనిపై ఏఈ సతీష్‌రెడ్డిని వివరణ కోరగా .. బ్రేక్‌డౌన్ కారణంగా సరఫరాలో అంతరాయం ఏర్పడిందని, త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు.

అదుపు తప్పితే అంతే..!

పది కాలాల పాటు మన్నాల్సిన ప్రగతి పనులు మూన్నాళ్ల ముచ్చటగా మారాయి. రూ.లక్షల ప్రజాధనం వృథా అవుతోంది. ప్రగతి పనుల నాణ్యత అనతికాలంలోనే తేలిపోతోంది. జిల్లాకేంద్రంలోని సైలెన్‌బాబాకాలనీ నుంచి ఉపాధ్యాయకాలనీ వెళ్లేదారిలో సీసీ రోడ్డు ప్రమాదకరంగా మారింది. రోడ్డుకు ఇరువైపులా గుంతలు ప్రమాదకరంగా మారాయి. ప్రమాద సూచికలు లేవు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

జక్రాన్‌పల్లి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు మండలంలోని పడకల్‌కు చెందిన గోసంగి రిత్విక్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు ఆర్మూర్‌లోని మినీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపారని చెప్పారు. జమ్మూకశ్మీర్‌లోని గాంధీనగర్‌లో అక్టోబర్ 1 నుంచి 5 వరకు నిర్వహించే పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
నిజామాబాద్: 9000566042, 8008709958, 9963849851, 9963849825,
బోధన్: 9959097634, ఆర్మూర్: 8008553004
కామారెడ్డి : 8008709960, బాన్సువాడ : 8008709959
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008111479

(c) eenadu

ఈనాడు సినిమాలు

ఏషియన్ ప్రియా సినీప్లెక్స్

దేవర 11.00 2.30 6.00 9.30
సత్యం సుందరం 11.00 2.20 6.00 9.20

వీ సినిమాస్

దేవర 10.50 2.15 5.50 9.30

– న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
బాన్సువాడ 83284 29129
కామారెడ్డి 93970 82242



●●● జిల్లాకేంద్రంలోని భవానీరోడ్డులో కాల్వలో పూడిక పేరుకుపోయింది. తగిన చర్యలు తీసుకోవాలి.
- నరేశ్, భవానీరోడ్డు

●●● ఫిర్యాదు మేరకు క్షేత్రస్థాయిలో సిబ్బందితో చర్యలు చేపట్టాం. సమస్య పరిష్కారానికి కృషి చేశాం. **- పర్వేజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

●●● కుర్మ సంఘం కాలనీలో రోడ్డుపై రాళ్లు ఇబ్బందికరంగా ఉన్నాయి. గతంలో ఫిర్యాదు ఇచ్చినా స్పందన లేదు **- భిక్షపతి, సంగమేశ్వర్**

●●● పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తాం
- వసంత, కార్యదర్శి

●●● పాతబాన్సువాడలో మురుగు కాల్వల్లో చెత్త పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. **- సాయిలు, బాన్సువాడ**

●●● ఈ విషయాన్ని పారిశుద్ధ్య పర్యవేక్షకుడు సతీష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సిబ్బంది చేత పనులు చేయించి సమస్య పరిష్కరించారు.

●●● నస్రుల్లాబాద్ శివాజీనగర్ కాలనీలో పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు పెరగడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి.
- పవన్‌కుమార్, నస్రుల్లాబాద్

●●● పరిసరాలు శుభ్రం చేయిస్తాం.
- రాజేష్, పంచాయతీ కార్యదర్శి, నస్రుల్లాబాద్

●●● బీర్కూర్ శివారులోని ప్రకాష్‌రావు క్యాంపునకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే కోళ్ల వ్యర్థాలు, చెత్తాచెదారం వేయడంతో దుర్వాసన వస్తోంది. **- ప్రసాద్, ప్రకాష్‌రావుక్యాంపు**

●●● రోడ్డు పక్కన చెత్తాచెదారం వేయకుండా చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం ఉన్న చెత్తను తొలగిస్తాం.
- గంగారం, పంచాయతీ కార్యదర్శి, బీర్కూర్

●●● పిట్లం మండల కేంద్రంలోని బీసీ గురుకుల పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దుర్గంధం వస్తోంది.
నారాయణ, స్థానికుడు

●●● పరిసరాలు పరిశీలించి చర్యలు చేపడతాం. **యాదగిరి, పంచాయతీ కార్యదర్శి, పిట్లం.**

- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం, దోమకొండ, బాన్సువాడ పట్టణం, నస్రుల్లాబాద్, బీర్కూర్,పిట్లం

పనులు ప్రారంభిస్తున్న బల్దియా ఛైర్మన్ జంగం గంగాధర్

చెత్తతో సంపద సృష్టి

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలో ఉత్పత్తి అవుతున్న చెత్తతో సంపద సృష్టించే దిశగా కృషి చేస్తున్నట్లు బల్దియా ఛైర్మన్ జంగం గంగాధర్ తెలిపారు. పట్టణ శివారులోని డంపింగ్ యార్డులో ఆదివారం బయోమైనింగ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తడి, పొడి, ఘన రకాలుగా వేరు చేసి తడి చెత్త నుంచి ఎరువులు తయారు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ హన్మాండ్లు, నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

బీకేఎస్ మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్

దోమకొండ, న్యూస్‌టుడే: భారతీయ కిసాన్ సంఘ్ దోమకొండ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొండ శ్రీనివాస్(దోమకొండ), ఉపాధ్యక్షుడిగా పోగుల గోవర్ధన్(లింగుపల్లి), ప్రధాన కార్యదర్శిగా మామిడి రాజిరెడ్డి (సీతారాంపూర్), సహాయ కార్యదర్శిగా ఎండపల్లి గంగారాం(దోమకొండ), విద్యుత్తు, రెవెన్యూ, ఇన్సూరెన్స్, విత్తన విభాగం ఇన్‌ఛార్జులుగా సిద్ధరాములు, రాంరెడ్డి, లింబారెడ్డి, రాజశేఖర్‌లను ఎన్నుకున్నారు.

కంటి వైద్య శిబిరం

బాన్సువాడ పట్టణం: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని క్లబ్ భవనంలో ఆదివారం నిర్వహించిన కంటి వైద్య శిబిరంలో 42 మందికి పరీక్షలు చేసినట్లు నేత్రవైద్యుడు సంపత్‌కుమార్ తెలిపారు. కంటి సంబంధిత సమస్యలు ఉన్న వారిని శస్త్రచికిత్సకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు.

బీసీ డిక్లరేషన్ అమలుకు డిమాండ్

కామారెడ్డి పట్టణం: కాంగ్రెస్ సర్కారు బీసీ డిక్లరేషన్‌ను పక్కాగా అమలు చేయాలని బీసీ ఐకాస ప్రతినిధి ప్రభాకర్ యాదవ్ డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రతినిధులు పరశురాంయాదవ్, చిరంజీవి, రాజేందర్, నర్సింలు, రజినీకాంత్, ఎల్లన్న, నాగరాజు, సుధాకర్ తదితరులున్నారు.

సమావేశంలో పాల్గొన్న బీసీ కుల సంఘాల ప్రతినిధులు

పల్లె దారులు... ప్రయాణానికి చింతలు...

న్యూస్‌టుడే,పిట్లం

నియోజకవర్గంలోని ఆయా మండలాల ముఖ్యమైన మార్గాలవి. రోజూ వేల మంది ప్రయాణికులు, వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇంతటి ప్రాధాన్యమున్న దారులపై వందలాది గుంతలు, కయ్యలు ఏర్పడ్డాయి. కంకర తేలి ప్రాణాంతకంగా మారాయి.

ఇదీ పరిస్థితి..

పిట్లం మండలం చిల్లర్గి గేటు నుంచి పారడ్‌పల్లి వరకు ఆరు కిలోమీటర్ల మేర రోడ్డంతా గుంతలతో అధ్వానంగా మారింది.

కుర్తి, అన్నారం కలాన్ గేటు నుంచి గ్రామాల్లోని వెళ్లే రోడ్లపై మోకాల్లోతు గుంతలు ఏర్పడ్డాయి. ఈ కారణంగా బస్సు సౌకర్యం నిలిపేశారు. గోద్మెగావ్ - ఖంబాపూర్, తిమ్మానగర్ తండా - ఖంబాపూర్ , బండాపల్లి - గౌరారం, గౌరారం తండా, బొగ్గులకుంట తండా, స్కూల్ తండా నుంచి పోత్‌రెడ్డిపల్లి రోడ్లు గుంతలతో ప్రమాదకరంగా మారాయి. వానలు కురిస్తే చాలు నీరు నిలిచి తటాకాలను తలపిస్తున్నాయి. పెద్దకొడప్‌గల్ - కాటేపల్లి చౌరస్తా, అంజనీ -శివపూర్ , నిజాంసాగర్ మండలం మల్లూర్ - జక్కాపూర్, వడ్డేపల్లి, అచ్చంపేట్ - లింగంపల్లి .. బిచ్కుంద మండలం బండారెంజల్ - ఎల్లారం, సీతారాంపల్లి, శాంతాపూర్ ...

జుక్కల్, మద్నూర్, డోంగ్లీ, మొహ్మద్‌నగర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లోని రోడ్లు అధ్వానంగా మారాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కుర్తి సమీపంలో కంకర తేలి ..

పెద్దకొడప్‌గల్ - కాటేపల్లి రహదారి దుస్థితి

చిల్లర్గి వద్ద గుంతలతో అధ్వానంగా ...

ప్రతిపాదనలు పంపించాం:

మొగులయ్య, పీఆర్ ఏఈ, పిట్లం

పిట్లం, నిజాంసాగర్, పెద్దకొడప్‌గల్ మండలాల్లోని గ్రామాలు, తండాల రోడ్లన్నింటిని బీటీగా మార్చేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.. కొన్ని రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు చేపడతాం.

గురువులతో 2008-09 బ్యాచ్ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008-09 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుదర్శన్, సంతోష్, విజయ్‌కుమార్, జయరాంరెడ్డి, మహిపాల్, విద్యార్థులు లక్ష్మణ్, ఆసిఫ్, నఫీజ్, షాదుల్లా, అంజనేయులు పాల్గొన్నారు.

మాచారెడ్డి, న్యూస్‌టుడే: పల్వంచ మండలం ఇసాయిపేట ఉన్నత పాఠశాలలో 2007-2008లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం చుక్కాపూర్ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ సమీపంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎక్కడెక్కడో స్థిర పడిన వారంతా ఒక చోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు.

ఇసాయిపేట జడ్పీహెచ్‌ఎస్‌లో..

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలోని అశోక్‌నగర్ విద్యాభారతిపురంలో నీటి ఎద్దడి నివారణకు పురపాలకశాఖ చర్యలు చేపట్టింది. ఇటీవల తవ్విన బోరును ఛైర్‌పర్సన్ ఇందుప్రియ ఆదివారం ప్రారంభించారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు తమ వంతు కృషి చేశామన్నారు. వార్డు కౌన్సిలర్ వనిత, నాయకులు రామ్మోహన్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బోరును ప్రారంభిస్తున్న పుర ఛైర్‌పర్సన్ ఇందుప్రియ

పతకాలు చూపుతున్న విద్యార్థులు, ప్రిన్సిపల్ మాధవ్‌రావు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నస్రుల్లాబాద్, న్యూస్‌టుడే: మంచిప్ప ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో నస్రుల్లాబాద్ ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ మాధవ్‌రావు ఆదివారం తెలిపారు. రెజ్లింగ్ పోటీల్లో కుమ్లా అనే విద్యార్థి బంగారు పతకం, జైపాల్, కల్యాణ్ రజత పతకాలు సాధించగా.. బలరాం అనే విద్యార్థి కాంస్య పతకం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చెప్పారు.

అకాల వర్షం

పెద్దకొడప్‌గల్, న్యూస్‌టుడే: రాత్రనక, పగలనక రెక్కలు ముక్కలు చేసుకొని శ్రమించి పండించిన పంట కళ్ల ముందే నీటిపాలవుతుంటే చూస్తుండటం తప్ప ఏమీ చేయలేని దుస్థితి అన్నదాతలది. మండల కేంద్రంలో సోయా పండించిన కొంతమంది రైతులు జాతీయ రహదారి పక్కన పంటను ఆరబెట్టుకున్నారు. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి నీటిపాలైంది. టార్పాలిన్లతో పంటను కాపాడుకునే ప్రయత్నం చేసినా ఉపయోగం లేకుండా పోయింది.

టార్పాలిన్లతో సోయా పంటను కప్పుతున్న రైతు

సేవలు అభినందనీయం

బాన్సువాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లేలా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడు బాల్‌రాజ్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కొయ్యగుట్ట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్‌రాజ్ పదవీ విరమణ కార్యక్రమానికి ఆదివారం హాజరైన ఆయన మాట్లాడారు. బాల్‌రాజ్ దంపతులను ఎమ్మెల్యే, ఆగ్రో ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్‌లు సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నాగేశ్వర్‌రావు, బల్దియా ఛైర్మన్ జంగం గంగాధర్, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీధర్, మోహన్ నాయక్, పీఆర్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్‌రాజ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే పోచారం, కాసుల బాల్‌రాజ్

ఉత్సవాలకు ఆహ్వానిస్తున్న మేడిపల్లి గ్రామస్థులు

అన్నదానానికి రూ.లక్ష వితరణ

గాంధారి, న్యూస్‌టుడే: మేడిపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీరామాలయం ప్రతిష్ఠాపనోత్సవాల్లో మూడు రోజుల పాటు (అక్టోబరు 19, 20, 21)నిర్వహించే అన్నదానానికి అయ్యే ఖర్చు రూ.లక్షను ప్రముఖ పారిశ్రామిక వేత్త సైడి ఎల్లారెడ్డి వితరణ చేస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయనను మర్యాదపూర్వంగా కలిసి వేడుకలకు ఆహ్వానించారు. నాయకులు నారాయణ, నెహ్రూ, జవార్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

మండప నిర్మాణానికి ..

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాకేంద్రంలోని దేవునిపల్లి మల్లికార్జునస్వామి కల్యాణ మండప నిర్మాణానికి మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూ.11,116 విరాళాన్ని వీడీసీ ప్రతినిధులకు ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో వీడీసీ అధ్యక్షుడు స్వామి, ఉపాధ్యక్షుడు రాజుపాటిల్, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు లింగం, సభ్యులు రాజలింగం, శ్రీనివాస్ తదితరులున్నారు.

మానసిక ప్రశాంతత

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే : ధ్యానంతో మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యంగా ఉంటామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్ పేర్కొన్నారు. మూడు రోజులుగా పట్టణంలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెడిటేషన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు ఆయనను సత్కరించారు. ఏడాదిగా ధ్యాన తరగతులను నిర్వహిస్తున్న మధుసూదన్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి కుషాల్, పద్మ శ్రీనివాస్, వెంకటరమణ, దేవేందర్, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

కొచ్చెరి మైసమ్మ ఆలయంలో...

నస్రుల్లాబాద్, న్యూస్‌టుడే: మైలారం శివారులోని కొచ్చెరి మైసమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి అమ్మవారికి అర్చనలు, అభిషేకాలు చేసి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం సామూహిక వనభోజనాలు చేశారు.

కరపత్రాల ఆవిష్కరణ

బాన్సువాడ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో ఈ నెల 3 నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవనున్నట్లు ఆలయ ధర్మకర్త పరిగే శంభురెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 12 వరకు పది రోజుల పాటు వైభవోపేతంగా రోజూ కార్యక్రమాలుంటాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కాశీ సంతోష్ శర్మ, విజయ్, తుకారం, శ్రీనివాస్, శివకుమార్, వినయ్‌కుమార్, గంగాధర్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కామారెడ్డి పట్టణం, న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారానికి సర్కారు కృషి చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు పరిహారం ఇవ్వాలన్నారు. ప్రతి కల్లుగీత సొసైటీకి 5 ఎకరాల భూమి కేటాయించాలని, కార్మికుడికి రూ.4 వేల పింఛను ఇవ్వాలన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ప్రతినిధులు శేఖర్‌గౌడ్, నర్సాగౌడ్, రామాగౌడ్, లింగంగౌడ్, బాలాగౌడ్ తదితరులున్నారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

బాధిత కుటుంబానికి చేయూత

పిట్లం, న్యూస్‌టుడే: పిట్లం లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అతిథులుగా రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాంద్‌పాషా, సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, కోశాధికారి గోపాల్ హాజరయ్యారు. అతిథులను పిట్లం, నిజాంసాగర్ లారీ ఓనర్ల యజమానులు శాలువాతో సత్కరించారు. కొన్ని నెలల కిందట పిట్లంకు చెందిన జబ్బార్ సంఘ సభ్యుడిగా ఉండి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులకు పిట్లం అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.లక్ష చెక్కు అందజేశారు. కుమారుడికి రూ.5వేల నగదు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా ధాన్యం ఎగుమతుల గుత్తేదారు చిన్న, పిట్లం అసోసియేషన్ అధ్యక్షుడు ఖుద్దూస్, ఉపాధ్యక్షుడు దత్తు, కార్యదర్శి కరీం, పిట్లం, నిజాంసాగర్ సభ్యులు తదితరులు ఉన్నారు.

పిట్లం: చెక్కు అందజేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

రైతన్నల పాట్లు..

బిచ్కుంద గ్రామీణం, న్యూస్‌టుడే: పొట్ట దశలో ఉన్న వరికి చెరువులో నుంచి నీరు అందక చివరి ఆయకట్టు రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో పంట పొట్ట ...గింజలు పాలు తాగే దశలో ఉంది. ఆ సమయంలో నీరు అవసరం. గత్యంతరం లేని పరిస్థితుల్లో పుల్కల్ కు చెందిన రైతులు జనరేటర్ ద్వారా జలాలు అందిస్తున్నారు.

పుల్కల్: జన్‌రేటర్ ద్వారా వరి పంటకు నీరు పారిస్తున్న రైతు

కామారెడ్డి వాసవీనగర్‌లో..

రాకపోకలకు అగచాట్లు

ప్రగతి పనులు చేపట్టేటప్పుడు స్థానిక పరిస్థితులు పట్టించుకోకపోతే ప్రజలకు ఇబ్బందులు తప్పవు. కామారెడ్డి జిల్లాకేంద్రంలోని వాసవీనగర్‌లో కన్యకాపరమేశ్వరి ఆలయం ఎదుట వరకు గతంలో రోడ్డు నిర్మించారు. ఆ తర్వాత పాత రోడ్డు ఉంది. అది నూతనంగా నిర్మించిన రోడ్డుకు దిగువన ఉండటంతో ఇక్కడ తరచూ నీరు నిలుస్తోంది. అధికారులు స్పందించి రోడ్డును చదునుచేసి పూర్తిస్థాయిలో నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కామారెడ్డి పట్టణం**

తనువు, మనసును ఏకం చేసేదే యోగా

నిజామాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: తనువు, మనస్సును ఏకం చేసేదే యోగా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని శివాజీ నగర్‌లో మున్నూరుకాపు సంఘంలో ఆదివారం రాష్ట్రస్థాయి యోగా పోటీల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హాజరై యోగా సాధకులను అభినందించారు. జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో నిజామాబాద్ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శులు బాలశేఖర్, సంగీత, నందన్ కృపాకర్, రామ్‌రెడ్డి, నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతి

బిచ్కుంద, న్యూస్‌టుడే: బిచ్కుందకు చెందిన గౌని కాశవ్వ(60) ఆదివారం తన ఇంట్లో రక్తపు మడుగులో పడి ఉండటంతో పొరుగింటి వారు పోలీసులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

బైక్ ఢీకొని గాయాలు

నాగిరెడ్డిపేట, న్యూస్‌టుడే: రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ వృద్ధుని ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఆత్మకూరు గ్రామానికి చెందిన రాజు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం దగ్గర రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ధర్మారెడ్డి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైక్‌తో ఢీ కొట్టడంతో ఇరువురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. రాజును మెదక్ తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అదుపు తప్పి ...

పెద్దకొడప్‌గల్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపు తప్పి తీవ్ర గాయాలైన సంఘటన పెద్దకొడప్‌గల్ మండల పరిధిలోని 161వ జాతీయ రహదారిపై ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు, ఎస్‌హెచ్‌ఓ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం..జుక్కల్ మండలం కథల్‌వాడీ గ్రామానికి చెందిన ఎర్రొళ్ల దొండిబా కొద్ది రోజుల క్రితం కూలి పని కోసం హైదరాబాద్ వెళ్లాడు. పనులు ముగించుకొని హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో మండల పరిధిలోని బేగంపూర్ చౌరస్తా వద్ద ద్విచక్రవాహనానికి ఎదురుగా గేదెల మంద రావడంతో వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు అందించిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్‌హెచ్‌ఓ వైద్య సిబ్బంది గంగారాం ప్రథమ చికిత్స అందించి పిట్లం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం క్షతగాత్రుడిని సంగారెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లినట్లు కుమారుడు ఆకాష్ తెలిపారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

ఆదిలాబాద్ నేర విభాగం, న్యూస్‌టుడే : పలు జిల్లాల్లో ద్విచక్ర వాహనాలను చోరీ చేసిన నిందితుడిని ఆదిలాబాద్ టూటౌన్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. టూటౌన్ సీఐ కరుణాకర్‌రావు వివరాల ప్రకారం.. నేరడిగొండ మండలం బుగ్గారం(బి) గ్రామానికి చెందిన రాథోడ్ కృష్ణ అలియాస్ భూక్యా కృష్ణ(28) కరీంనగర్, భూనాపూర్, భైంసా(నిర్మల్ జిల్లా) కామారెడ్డి, రామాయంపేట్, ఆదిలాబాద్ జిల్లాలో పలు ద్విచక్రవాహనాలు చోరీ చేశాడు. ఆదివారం ఆదిలాబాద్ బస్టాండ్ వద్ద సీఐ కరుణాకర్‌రావు ఆధ్వర్యంలో ఎస్ఐ విష్ణుప్రకాశ్, ఐడీ పార్టీ, పీసీ పోలీసులు మదన్(హెచ్‌సీ), ఏ.సంజీవ్, బి.నరేష్, సుధాకర్‌రెడ్డి, రమేష్, రమణయ్య, ప్రకాశ్, ఏ.ఆర్.గోపాల్, కే.నరేందర్‌లు వాహనాలను తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వెళుతున్న రాథోడ్ కృష్ణను అదుపులోకి తీసుకున్నారు. స్టేషన్‌కు తరలించి విచారించగా ఈ నెల 22న ఆదిలాబాద్ పట్టణంలోని ఖుర్షీద్‌నగర్‌లోని పెట్రోల్ బంక్ వద్ద సైతం ద్విచక్రవాహనం చోరీ చేసినట్లు అంగీకరించాడు. అతడి నుంచి నాలుగు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అతడు ఇది వరకు ద్విచక్రవాహనం చోరీ కేసుల్లో మూడు నెలలు కరీంనగర్ జైల్లో శిక్ష అనుభవించి బయటకు వచ్చినట్లు తెలిపారు. పలు జిల్లాల్లో తొమ్మిది కేసులు ఉండగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక కేసు నమోదైంది. నిందితుడిని జ్యుడిషియల్ కస్టడీకి పంపించామన్నారు. శనివారం ద్విచక్ర వాహనం చోరీ అయినట్లు ఫిర్యాదు రాగా ఆదివారం నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులను ఎస్పీ గౌస్ ఆలం, డీఎస్పీ జీవన్‌రెడ్డి అభినందించారు.

హనుమాన్ ఆలయంలో చోరీ

బిచ్కుంద, న్యూస్‌టుడే: మల్లాపూర్ శివారులో గల హనుమాన్ మందిరంలో శనివారం రాత్రి చోరీ జరిగింది. ప్రధాన ద్వారాన్ని ధ్వంసం చేసి హుండీని పగులగొట్టి రూ.10వేల దొంగిలించినట్లు భక్తులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

దుండగులు ధ్వంసం చేసిన ఆలయ ప్రధాన ద్వారం

మెట్రోస్టేషన్ల వద్ద...

సికింద్రాబాద్, న్యూస్‌టుడే: నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, మెట్రోస్టేషన్ల వద్ద పార్కింగ్ చేసిన బైకులే లక్ష్యంగా చోరీ చేస్తున్న దొంగను చిలకలగూడ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.10 లక్షల విలువ చేసే 18 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం రాణిగంజ్ ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి వివరాలు వెల్లడించారు. కామారెడ్డికి చెందిన శ్రీనివాస్ కుటుంబం పోషణకు నగరంలోని చర్లపల్లికి వచ్చి ద్విచక్రవాహనాల దొంగతనం మొదలుపెట్టాడు. రెండ్రోజులుగా గాంధీ ఆసుపత్రి ఆవరణలో బైకులు మాయమవుతుండటంతో బాధితుల ఫిర్యాదుతో చిలకలగూడ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రఘుబాబు నేతృత్వంలో సిబ్బంది మాటు వేశారు. సీసీ ఫుటేజీల ఆధారంగా శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. నిలోఫర్, ఈఎస్ఐ, ఉస్మానియా ఆసుపత్రులు, మియాపూర్, మెట్టుగూడ, నాంపల్లి మెట్రోస్టేషన్లు, మెదక్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పార్కింగ్ చేసిన బైకులు దొంగిలించినట్లు అంగీకరించాడు.